కర్నూలు | నంద్యాల
వార్త
30 మే, 2024 గురువారం పేజీలు 4

# ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు..!



**నంద్యాల, మే 29,ప్రభాతవార్తప్రతినిధి :** ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాటు ంల చేశామని జిల్లా కలెక్టరు డాక్టరు కె.శ్రీనివాసులు చెప్పారు. జిల్లా యస్‌పి రఘువీర్‌రెడ్డితో కలిసి బుదవారము స్ట్రాంగు రూములు కౌంటింగు కేంద్రాలను పరిశీలించారు. ఎని ్నకల అదికారి కలెక్టరు డాక్టరు కె.శ్రీనివాసులు.జూన్ 4న నిర్వహించే పార్లమెంటు అసెంబ్లీ ఎన్నిక ఓట్ల లెక్కింపు పలితాల వెల్లడికి పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. బుదవారం శాంతిరాం ఇంజనీరింగు, మెడికల్ , పార్మసీ కాలేజీల్లో ఉన్న స్ట్రాంగు రూములు, కౌంటింగు కేంద్రాలను చెక్ చేశారు. ఈసందర్బ ంగా అయన మీడియాతో మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు సజావుగా నిర్వహించేందుకే ప్రత్యేక ప్రణాళిక రచన సిద్దం చేసి అ మేరకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి నియోజక వర్గానికి అసెంబ్లీ సెగ్మెంట్‌కు ఒక కౌంటింగు హాలు పార్లమెంటు సెగ్మెంట్‌కు ఒక కౌంటింగు హాల్ ప్రకరాము 12కౌంటింగు కేంద్రాలనుఏర్పాటుల చేశామన్నారు. నంద్యాల పార్లమెంటు పోస్టల్ బ్యాలెట్ కోసం ప్రత్యేకంగా మరొక కౌంటింగు హాల్‌ను కూడా సిద్దం చేసినట్లు కలెక్టరు చెప్పారు.ప్రతి హాలుకు 14టేబుల్స్ చొప్పున రౌండ ్లవారిగా అభ్యర్థులకు పోలైన ఓట్ల వివరాలను వెల్లడిసా ్తమన్నారు. ఈవీయంల ఓట్ల లెక్కింపు కోసం అసెంబ్లీ 74 టేబుల్స్ పార్లమెంటుకు 75 టేబులు ్స పోస్టల్ ఓట్ల లెక్కింపు కోసం అసెంబ్లీకి 21టేబుల్సు పార్లమెంటుకు 17టేబుల్స్ చోప్పున ప్రత్యేకంగా ఏర్పాటుల చేశామని కలెక్టరు వెల్లడించారు.ఓట్ల లెక్కింపు పలితాల వెల్డఇ జూన్ 4వ తేది సాయంత్రము5గంటలనుండి 6గంటలలోపల పూర్తి అవుతాయని చెప్పారు. కౌంటింగు సజావుగా సౌకర్య వంతమగూ జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని కలెక్టరు చెప్పారు. కౌంటింగు ఏజెంట్ల నియమాపకానికి సంబందించి 75శాతము పూర్తి యిందన్నారు. కౌంటింగు నిర్వహణ తీరు శాంతిభద్రతల పరిరక్షణ తదితర అంశాలపై రాజకీయల పార్టిలతో రెండు సార్లు సమావేశాలు నిర్వహించి భారత ఎన్నికల సంఘం విది విదానాలపై వివరి ంచామని చెప్పారు. ప్రశాంతవాతావరణములో కౌంటింగు నిర్వహణకు అందరూ సహకరించాలని కలెక్టరు కోరారు.

# వీరు స్థానిక అధికారులకు దొరకరటా.. స్కాడ్‌కు మాత్రమే దొరుకుతారు..!

**- వ్యవసాయశాఖ అధికారుల తీరు ఆశ్చర్యకరం**

**పట్టణంలో డాక్యూమెంట్స్ సరిగా లేకుండా విత్తనాలు అమ్ముతున్న యజమానులు స్థానిక అధికారులకు దొరకరంటా... జిల్లా కేంద్రం నుండి వచ్చే స్కాడ్‌కు మాత్రమే దొరుతారనే రీతిలో స్తానిక అధికారుల తీరు ఆశ్చర్యకరం. పట్టణంలో దాదాపు 40 వరకు సీడ్స్ దుకాణాలు ఉన్నాయి. ఇక్కడ ఏడిఏతోపాటు ఏఓ ఇతర సిబ్బంది విధుల నిర్వహిస్తున్నారు. నిత్యం పర్యవేక్షించాల్సిన అధికారులు నామ మాత్రపు తనిఖీ చేస్తు మమా అని పిస్తున్నారనే విమర్శలు వినిపిస్తూన్నాయి.**

**నందికొట్కూరు,మే 29,ప్రభాతవార్త:** ఆరు రోజుల కిందట స్థానిక ఏఓ విత్తనాల దుకాణాలను తనిఖీ చేసి క్లీన్ చిట్టా ఇచ్చారు. ఇంతలో మంగళవారం అంతర్ జిల్లా స్కాడ్ డి.రాజశేఖర్ (వ్యవసాయ సహాయ సంచాలకులు) ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీరామ సీడ్స్, న్యూ సుధాకర్‌రెడ్డి ఫర్టిలైజర్స్, రైతు మిత్ర ఆగ్రో ఏజెన్సీస్, శ్రీచక్ర సీడ్స్, శ్రీలక్ష్మిరంగ సీడ్స్,విశ్వంభర సీడ్స్ దుకాణాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించి రూ.10 లక్షలు విలువ చేసే పత్తి విత్తనాలు సరైన డాక్యుమెంట్స్ చూపలేదని వాటికి సంభంధించిన విత్తనాలు అమ్మకం నిలుపుదల చేయాలని ఆదేశించారు, ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో సీడ్ దుకాణాలు పుట్టగొడుగుల్లా పట్టణంతో పాటు గ్రామాలలో సైతం పుట్టుకొస్తున్నాయి. అయిన అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు తనిఖీలు చేసి కొన్ని విత్తనాలకు సరైన డాక్యుమెంట్ పేపర్లు లేనందున వాటిని అమ్మవద్దని 21 రోజులలో డాక్యుమెంట్స్ చూపాలని స్టాక్‌ను దుకాణం యజమాని వద్దనే పెట్టడం విశేషం. దీనిపై ఏఓను వివరణ కోరగా మా నిభంధనలు మాకు ఉంటాయని తెలిపారు.



# సర్వేలు.. స్వామిజీల వంతు.. ముగిసింది..!

- ఇక ఎగ్జిట్ పోల్స్ కోసం ఎదురుచూపులు
- బెట్టింగ్‌లు రెట్టింపు చేసేందుకు సిద్ధమవుతున్న బెట్టింగ్ రాయుళ్లు
- భారత ఎన్నికల ఫలితాల్లో అత్యంత ఉత్కంఠగా మారిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు



**భారతదేశంలో గత 17 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నడు లేనంతగా 18వ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ఉత్కంఠ రేపుతున్నాయి. ఇక ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే ఇరు ప్రధాన పార్టీల శ్రేణులు ఫలితాల కోసం నరాలు తెగేంతంగా ఎదురుచుస్తు ఓ పక్క బయటకు ప్రగల్బాలు పలుకుతూ లోలోపల ఏమివస్తుందో ఎలా ఉంటుందోనని అందోళనలో ఉన్నారు. రాష్ట్రంలో సర్వేలన్ని కూటమిదే విజయమని బల్లగుద్ది చెబుతుండగా స్వామిజీలు అధికారపార్టీ అధినేతకే గ్రహబలం బాగుంది. ఆయననే అధికారం వరిస్తుంది అన్న ధీమాతో కూటమి శ్రేణులు, అధికార పార్టీ శ్రేణులు బెట్టింగ్‌లకు దిగి ఇప్పటికే కోట్ల రూపాయల బెట్టింగ్‌లు పెట్టినట్లు తెలుస్తోంది. ఇక దేశంలో లోక్‌సభ ఎన్నికల పోటీలో ఎన్డియేకు ఎదురులేదని పలు సర్వేలు, స్వామిజీలు, రాజకీయ వర్గాలు వెల్లడించినప్పటికి నాల్గవ విడత పోలింగ్ నుండి ఇండియా కూటమి కూడ కేంద్రంలో అధికారంలోకి వచ్చే అవకాశం ఉందని కొన్ని సర్వేలు, కొందరు రాజకీయ విశ్లేషకులు ధీమా వ్యక్తం చేస్తుండడంతో ఇటు రాష్టంలో, అటు దేశంలో ఎన్నికల ఫలితాలకు దరిదాపుగా ఫలితాలను వెల్లడించే ఎగ్జిట్ పోల్స్ కోసం దేశవ్యాప్తంగా అన్నిపార్టీల రాజకీయ శ్రేణులతో పాటు రాజకీయాలపై అసక్తి కలిగిన సాధారణ ప్రజలు సైతం ఉత్కంఠగా ఎదురుచుస్తున్నారు.**

**బేతంచెర్ల, మే 29, ప్రభాతవార్త:** దేశంలో సార్వత్రిక ఎన్నికల నగరా మోగినప్పటి నుంచి 7 విడతలుగా ఎన్నికల నిర్వహణ ఉండడం అందులో రాష్టంలో అసెంబ్లీ ఎన్నికలు నాల్గవ విడతలో కలిపి నిర్వహించడం జరిగింది. అయితే దేశవ్యాప్తంగా ఎన్నికలు ముగిసేందుకు జూన్ 1వ తేది వరకు సమయం ఉండడంతో రాష్ట్రంలో కానీ, దేశంలో కానీ ఎగ్జిట్ పోల్స్ జూన్ 1 సాయంత్రం మాత్రమే వెల్లడించాలని ఎన్నికల కమిషన్ అదేశించింది. దీంతో ఎన్నో సర్వేలు, ఎంతో మంది స్వామిజీలు వారి వారి అనుకూల పార్టీలకు వారికున్న అవగాహన మేరకు వారు ఓటర్లలో గుర్తించిన అభిప్రాయం మేరకు పలాన పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని, దేశంలో పలాన పార్టీ అధికారంలోకి దాదాపు ఇన్నిసీట్లతో అధికారం చేపడుతుందని రోజుకో సర్వేసంస్థ వెల్లడించడం జరుగుతూ వస్తోంది. ఫలితాల వేచిచూడలేం. రాజకీయ పార్టీల శ్రేణులు తమపార్టీ గెలుపు ఖాయమని తమకే అధికారం దక్కుతుందని ధీమా వ్యక్తం చేస్తు వాదోపవాదాల మధ్య కోట్ల రూపాయల బెట్టింగ్‌లను వేసినట్లు బహిరంగంగానే చర్చలు ఊపందుకున్నాయి. రాష్ట్రంలో కూటమిదే విజయమని తాము ఎంతైనా బెట్టు కాసేందుకు సిద్దమని కూటమి రాజకీయ పార్టీ నాయకులు చాలెంజ్ విసురుతున్నట్లు బహిరంగంగానే చర్చలు జరుగుతున్నాయి. అధికార పార్టీ సైతం తమ సొంత సర్వే సంస్థ గతం కంటే ఎక్కువ సీట్లు వస్తాయని వెల్లడించిందని స్వాతాహాగా అధినేత ప్రకటించడం ఎంతో మంది స్వామిజీలు సైతం బరిలో ఉన్న నాయకులందరిలో అధికార పార్టీ నేతకే అధికార యోగం ఉందని వెల్లడిస్తుండడంతో ఆ పార్టీ శ్రేణులు సైతం తమదే విజయమంటూ బెట్టింగ్ లకు దిగారు. ఇంకొంత మంది సోషల్ మీడియా లో విశాఖపట్నంలో తమ పార్టీ అధినేత జూన్ 9న ప్రమాణస్వీకారం చేస్తున్నారని అందుకు అనుగుణంగా అధికార పార్టీ అన్నిఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయని ఆ నగరంలో లాడ్జీలన్ని తమ పార్టీనే బుక్ చేసిందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా మరికొంత మంది బెట్టింగ్‌రాయుళ్లు 1న సాయంకాలం ఎగ్జిట్‌పోల్స్ వెల్లడించే ఫలితాలను బట్టి ఎంతైనా బెట్టింగ్ వేసేందుకు సిద్ధమని ఛాలెంజ్ విసురుతున్నట్లు చర్చలు జరుగుతున్నాయి. ఏది ఏమైనా ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో తుది ఫలితాల కన్నా ముందు వెలువడే ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలది అత్యంత కీలకపాత్ర పోషించిన సంఘటనలు నూటికి 90 శాతం నిజమయ్యాయి, ఈఎన్నికల ఫలితాలు ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలతో ఎగ్జాట్ (తుదిఫలితాలు) సరితూగుతాయో లేదో చూడాలి. ఎగ్జిట్‌పోల్స్ ఫలితాల అనంతరం రాష్ట్రంలో దేశంలో ఏమేరకు బెట్టింగ్‌లు జరుగుతాయో వాటిలో ఎంతమంది సామాన్యులు ధన మానప్రాణాలు పోగొట్టుకుంటారో లేదా ప్రభుత్వ యంత్రాంగం బెట్టింగ్‌ల బెంగ నుండి అందరిని దూరం చేస్తుందో లేదో వేచిచూడాల్సిందే.

# అధికారులా.. మజాకా..!

- ఎన్నికల ముగుసులో విధులకు ఎగనామం..
- వెలవెలబోతున్న ప్రభుత్వ కార్యాలయాలు..
- పనుల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న జనాలు..



**సార్వత్రిక ఎన్నికలు ముగిసాయి.. ఎన్నికల ముగిసిన అనంతరం ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, వివిధ పార్టీల అభ్యర్థులు విహార యాత్రలకు, పుణ్యాక్షేత్రాల సందర్శనలకు వెళ్లారు.. ఇదే అవకాశంగా భావించిన పలువురుప్రభుత్వ శాఖల అధికారులు ఎన్నికల సాకుతో కార్యాలయాలకు ఎగనామం పెడుతూ హాజరు కాకుండా డుమ్మాకొడుతున్నారు.. దీంతో సామాన్య ప్రజలు తమ పనుల నిమిత్తం ఆయా కార్యాలయాలకు వెళ్లిన సమయంలో సంబందిత అధికారులు లేక పనులు జరగక నానా తంటాలు పడుతున్నట్లు బాధితులు వాపోతున్నారు..**

**కోసిగి, ప్రభాతవార్త :**

**మే, జూన్ నెలలు అందరికి ప్రత్యేకం:** సాధారణంగా మే నెల, జూన్ నెలలంటేనే అందరికి ప్రత్యేకమైన నెలలు.. ఒకపక్కన రైతాంగం వ్యవ సాయ పనులు నిమిత్తం పూర్తిగా పనులకు సమయాన్ని కేటాయించి, పనులు పూంర్తి చేసేందుకు సన్నధమవు తుంటారు.. మరోపక్క విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల, కళాశాలల ప్రవేశాలు వారి కోర్సుల వివరాలు, పుస్తకాలు వంటి అంశాల పై దృష్టి పెట్టి వారి భవిష్యత్తుపై అనేక విధాలుగా ఆలోచనలు చేసి, ఆర్థిక సమస్యలను ఎలా అధిగ మించాలి అనే ఆలోచనలతో సతమ తమవు తుంటారు.. అంతే కాకుం డా రైతులు సబ్సిడీ విత్తనాలను, సబ్సిడీ ఎరువులను ఇతర వస్తువుల కొనుగోలుకు పాస్‌పుస్తకాలుతో పాటు వన్ బి, అడంగల్, ఇతర డాక్యుమెంట్లు, ఇంకా ఆధార్ జిరాక్సు వంటి అనేక ధ్రువీకరణ పత్రాలుపొంది ఉండాలి.. వీటిని ఆయా రెవెన్యూ కార్యాలయాలు, ప్రస్తుతం సచివాలయాల్లో దరఖాస్తు చేసుకుని మీసేవకేంద్రాల్లో పొందేం దుకు అవకాశం ఉంటుంది.. కానీ రెవెన్యూ అధికారులు ఉన్నపలంగా రైతులకు చెందిన భూములను ఆన్‌లైన్ వన్ బి జాబితా నుంచి తొలగించడం లేదా ఇతర కొర్రీలను వేయడం జరుగుతోంది.. దీంతో సదరు రైతు భూమినికొనుగోలు చేయాలన్నా, లేదా విక్రయించా లన్నా, ముఖ్యంగా బ్యాంకు రుణం పొందాలన్నా వన్ బి తప్పని సరిగా ఉండాలి.. అన్‌లైన్‌లో మాత్రం వన్ బి నెంబరు కనిపించదు.. దీంతో చేసేది లేక రెవెన్యూ కార్యాలయం వద్దకు వెళ్లాలి.. అక్కడా విఆర్‌వో మొదలుకుని ఆర్‌ఐ, తాహసిల్దార్‌లు అందుబాటులో ఉండడం లేదు.. వారు ఉన్నప్పుడే వన్ బి సమస్య తెలుస్తుంది.. ఒక్కోసారి విఆర్‌వో ఉంటే ఆర్‌ఐ ఉండరు.. ఆర్‌ఐ ఉంటే తాశీల్దార్ ఉండరు.. దీంతో ఆ రోజంతా పని జరగని పరిస్థితి.. ఇక సచివాలయంకు వెళ్లి సమస్యను చెప్పుకునన్నా ఈ సమస్య మా పరిధిలో లేదని, తాశీల్దార్ కార్యాల యంకు వెళ్లి కనుక్కోవాలని చెబు తున్నారు..ఇలా ప్రస్తుతం తహ శీల్దార్ కార్యాలయం, అదే విధంగా ఎంపీడీవో కార్యాలయం ఇంకా సచివాలయాల్లో ఎక్కడ కూడ ఏ ఒక్కపని జరగని పరిస్థితి నెలకుం దని పలువురు రైతులు, విద్యా ర్థుల తలితండ్రులు వాపోతున్నారు.

• వివరాలు 2లో

# కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి..!

**: జిల్లా కలెక్టర్‌జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన**



**కర్నూలు, మే 29, ప్రభాతవార్త :** రాయలసీమ యూనివర్సిటీలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ హాల్ లో కౌంటింగ్ ప్రక్రియ కి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన పేర్కొన్నారు. బుధవారం స్థానిక రాయలసీమ యూనివర్సిటీలోని కంట్రోల్ రూం లో స్ట్రాంగ్ రూమ్ లైవ్ ఫీడ్ ను పరిశీ లించిన అనంతరం అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో కలిసి ఈవిఎమ్ యంత్రాలను భద్రపరచిన ఇంజనీరింగ్, లైఫ్ సైన్స్, లైబ్రరీ బ్లాక్ లను, కౌంటింగ్ రూమ్ లను జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా రాయలసీమ యూనివర్సిటీ లోని ఇంజనీరింగ్ బ్లాక్ లో ఏర్పాటు చేసిన ఎమ్మిగనూరు, పాణ్యం, కోడుమూరు, ఆలూరు అసెంబ్లీ నియోజకవర్గాలు లైఫ్ సైన్స్ బ్లాక్ లో ఏర్పాటు చేసిన కర్నూలు, ఆదోని అసెంబ్లీ నియోజకవర్గాలు లైబ్రరీ బ్లాక్ లో ఏర్పాటు చేసిన మంత్రాలయం, పత్తికొండ అసెంబ్లీ నియోజకవర్గాల అసెంబ్లీ, పార్లమెంట్ కౌంటింగ్ హాల్లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ హాల్ లో లే అవుట్ ప్రకారం సిద్ధం చేసుకున్న టేబుల్ అరేంజ్మెంట్ లు, టేబులేషన్ కౌంటర్ లు, రిటర్నింగ్ అధికారి, అబ్జర్వర్ సిట్టింగ్ అరేంజ్మెంట్, పోస్టల్ బ్యాలెట్ టేబుల్స్, బోర్డ్ ల ఏర్పాట్లు బాగున్నాయని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. మెయిన్ ఎంట్రెన్స్ గేట్ నుండి కేవలం అబ్జర్వర్లు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు మాత్రమే రావాలని మిగిలిన వారందరూ బాయ్స్ హాస్టల్ బ్యాక్ సైడ్ నుండి రావాలన్నారు. కౌంటింగ్ సిబ్బంది ముందుగా మొబైల్ ఫోన్లను సంబంధిత డిపాజిట్ సెంటర్ లో డిపాజిట్ చేసి కౌంటింగ్ హాల్ లోకి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని, కౌంటింగ్ ఏజెంట్లకైతే మొబైల్ ఫోన్లు డిపాజిట్ చేయించడంతో పాటు ఏజెంట్ ఐడెంటిఫికేషన్ సెంటర్ లో వెరిఫికేషన్ పూర్తి చేసి కౌంటింగ్ హాల్ లోకి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.. మొబైల్ డిపాజిట్ కౌంటర్ ల వద్ద సచివాలయం సిబ్బందికి విధులు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.. మొబైల్ డిపాజిట్ కౌంటర్‌లలో లైటింగ్ మరియు కూలర్‌లు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. కౌంటింగ్ కి సంబంధించిన రిజర్వడ్ సిబ్బందిని లైబ్రరీ బ్లాక్ లోని గ్రౌండ్ ఫ్లోర్ లో కూర్చునే విధంగా 200 చైర్లు ఏర్పాటు చేయాలన్నారు.

# క్రిష్ణనది తీరంలో.. మత్సకారుల వలసబాట..!

: అటవీశాఖ నిబంధనలతో.. కోల్పోతున్న ఉపాధి
: అటవీశాఖ కొత్త నిబందనలతో విలవిలాడుతున్న కుటుంబాలు
: రెండు రాష్ట్రాల సరిహద్దులో ఆకలితో అలమటిస్తున్న పేదరికం
: చెప్పిన సమయంలోపు పరిసరా ప్రాంతాలను ఖాళీ చేయకపోతే కేసులు
: మాగోడు వినేది ఎవరంటున్న మత్సకార కుటుంబాలు
: జూనాల గూడెం, చీమలతిప్ప, బలపాలతిప్ప, దుర్గం ప్రదేశాలలో నిషేదం
: పెద్దపులుల అభయారణ్యంలో మత్సకారులకు అనుమతులు లేవు

**అటవీకి సమీపన నివాసం ఉంటున్న గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు, ఇతర వ్యాపారులతో స్థిరపడి శ్రీశైలం బ్యాక్ వాటర్ రాకతో సర్వం కోల్పోయిన ఎంతో మంది కుటుంబాలకు నేటికి ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయి. ఒక్కప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్టంలో ఉన్న రాజధాని ఉండడంతో ఒకే రాష్టంలో అందరు కలసి మెలసి ఉంటూ ఉపాధి అవకాశాలతో తమ కుటుంబాలను పోషించుకునేందుకు ముందుకు వెళ్లేవారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్టంలో ఉపాధి అవకాశాలు కొరత ఏర్పడడంతో నందికొట్కూరు, శ్రీశైలం నియోజక వర్గాలకు సంబందించిన మత్సకారులు రెండు రాష్ట్రాల సరిహద్దులోని క్రిష్ణనది పరివాహక గ్రామీణ ప్రాంతాలకు చెందిన మత్సకారులు నదిలో వేటను కొనసాగిస్తూ జీవన ఉపాధి పొందేవారు. ప్రస్తుతం రోజుకు ఒక చట్టం పుట్టుకొస్తున్న అటవీహక్కుల చట్టాల నిబందనల క్రింద నేడు క్రిష్ణనది తీరంలో చేపల వలస బాట పట్టిన మత్సకార కుటుంబాలు ఇంటిబాట పట్టారని చెప్పవచ్చు.**



• వివరాలు 2లో

**ఆత్మకూరు మే29,ప్రభాతవార్త:** గత మూడు రోజుల క్రితం ఆత్మకూరు వన్యప్రాణి అటవీ డివిజన్ పరిధిలోని ఆత్మకూరు రేంజ్‌లో పలు మత్సకారుల కుటుంబాలు అధికారులకు తమ గోడును విన్నవించుకు నేందుకు కార్యాలయం దగ్గరకు వచ్చారు.



# శ్రీమఠం హుండీ ఆదాయం.. రూ.2.93 కోట్లు



**మంత్రాలయం,మే 29,ప్రభాతవార్త:** దక్షిణ భారతదేశంలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో మేనెలకు గానురూ.2,93,11,306 హుండీ ఆదాయం వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు బుధవారం విలేకరులకు తెలిపారు.29 రోజులకు గాను ఈ హుండీ ఆదాయం వచ్చినట్లు చెప్పారు. ఇందులో బంగారం 136 గ్రాములు,వెండి 1510 గ్రాములు భక్తులు కానుకల రూపంలో సమరి ్పంచినట్లు వెల్లడించారు.ఈ హుండీ ఆదాయాన్ని శ్రీమఠం బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు పేర్కొన్నారు.

## జూన్ 3,4,5న వైన్సుబంద్..!



**నంద్యాల, మే 29,ప్రభాతవార్తప్రతినిధి** సార్వత్రిక ఎన్నికల కౌంటింగు దృశ్య జూన్3,4,5 తేదిల్లో రాష్ట్ర వ్యాప్తంగా వైన్ షాపులు, బార్ అండ్ రెష్టారెట్లు బంద ్ చేస్తున్నట్లు డిజిపి హరీస్ గుప్తా వెల్లడించారు. కౌంటింగు కేంద్దగల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్నాట్లు చేస్తున్నామని డిజిపి వెల్లడించారు. జూన్ 3,4,5 తేదిలో మద్యం అమ్మకాలను నిషేదించాలని అన్ని జిల్లాల అదికారులను అదేశించారు. ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరకుండా అన్ని హోటల్స్ లార్జీలల్లో తనికీలు చేసి అనుమానితులను అదుపులోకి తీసుకోవాలన్నారు. సోషియల్ మీడియా వచ్చే వర్తాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉండాలిని సూచించారు.

## శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు, మే29,ప్రభాతవార్త** లోక కల్యాణం కొసం దేవస్థానం బుదువారంనాడు ఉదయం సాక్షిగణపతి స్వామి వారికి సంకటహరతి చవితి రోజులు మరియు పౌర్ణమి రోజులలో ఈ విశేష అభిషేకం మరియు పూజా దికాలు దేవస్థానంసేవగా ( సా ర్కా రి సే వ గా ) నిర్వహించబడుతున్నాయి. కాగా సా క్షిగణపతి స్వామివారికి పంచామృ తాలతోనూ, ఫలుఫలో దాకాలతోనూ,హరిద్రోదకం,శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పర్చన,నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.కాగా వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది.అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.కాగా చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం,మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తునట్లుగా దర్శనమిస్తాడు.

# క్రిష్ణనది తీరంలో.. మత్స్యకారుల వలసబాట..!

**(మొదటి పేజీ తరువాయి ) :**
అయితే విధి వ్రాత వెంటాడుతున్నప్పటికి అటవీశాఖ అధికారులు అందుబాటులో లేకపోవడంతో అటవీ క్షేత్ర స్థాయి అధికారులు సర్దిచెప్పడంతో ఆ సమస్య అలాగే ఉండిపోయింది. చివరకు నిషేదమైన ప్రాంతాలలో చేపల వేట కొనసాగిస్తే మీపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అటవీశాఖ అధికారులు ఘాట్‌గా హెచ్చరించడంతో మత్స్యకారులు సూదూరా ప్రాంతాలకు చెందిన వారు తిరుగు ప్రయాణం బుదవారం కొనసాగించారు. కొన్ని క్రిష్ణనది పరివాహక గ్రామీణ ప్రాంతాలలో చేపల వేటపైనే జీవనం కొనసాగిస్తున్న కుటుంబాలకు చివరకు ఈ ఆశకూడా నిరాశగానే మిగిలిందని చెప్పవచ్చు. మత్స్యకారులకు ప్రభుత్వం నుంచి లైసెన్సులు ఆశాఖ నుంచి ఉన్నప్పటికి అటవీశాక నిబందనలతో ఏమి చేయలేని పరిస్థితిగా మిగిలిందని చెప్పవచ్చు. ఇప్పటికైన అటవీశాఖ, మత్స్యశాఖ అధికారులు సమన్వయంతో ఉన్నతాధికారులతో చర్చలు కొనసాగిస్తే క్రిష్ణనదిలో చేపల వేట కొనసాగించేందుకు కొంత మందికి ఊరట లబించవచ్చని ఆయా గ్రామీణ ప్రాంతాలకు చెందిన మహిళలు, మత్స్యకారులు ఉన్నతాధికారులకు విన్నవిస్తున్నారు. బలపాలతిప్ప, జానాల గూడెం, దుర్గం, సంగమేశ్వరం, కపిలేశ్వరం, ఎర్రమఠం, మాడుగుల, ముసలిమడుగుతోపాటు ఆత్మకూరు మండలంలోని కొట్టాలచెరువు, అమలాపురం పలు మత్స్యకార కుటుంబాలు అత్యధికంగా ఉండి వారి జీవనోపాధి కోసం వేట కొనసాగేందుకు ఆధారపడ్డారు. నల్లమల పెద్దపులుల అభయారణ్యం కావడంతో అటవీశాక అధికారులు నిబందనలను ఉల్లంఘన చేసి కేసులు తప్పవని హెచ్చరించడం మత్స్యకారులు తిరుగు ప్రయాణం కొనసాగించడం ప్రారంభించారు.

**ఈ విషయంపై ఆత్మకూరు రేంజర్ పట్టాబిని ప్రభాతవార్త వివరణ కోరగా...** అటవీశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిషేదమైన క్రిష్ణనది తీరంలో చేపల వేట కొనసాగిస్తే కఠినమైన చట్టాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. అధికారులు ఆదేశించిన ఆదేశాలను పాటిస్తూ పగలు పూట చేపల వేట కొనసాగించాలని వివరించారు. రాత్రివేళ సమయంలో క్రిష్ణనది తీరంలో అనుమతులు లేని ప్రదేశాలలో నివాసాలు ఉంటే చర చ్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు.

# అధికారులా.. మజాకా..!

**(మొదటి పేజీ తరువాయి ) :**
ప్రస్తుతం వర్షాలు ఆశాజనకంగా కురుస్తున్ననేపథ్యంలో పంట పొలాలను దుక్కి చేసి విత్తనాలను సిద్ధం చేసుకున్నారు.. అయితే రైతాంగానికి అవసరమైన సబ్సీడి విత్తనాలు, ఇతర విత్తనాలు పొందేందుకు సవా లక్ష అడ్డంకులు ఎదురవుతున్నాయి.. ఈ పరిస్థితి జిల్లాలోని అనేక మండలాల్లో సమస్యగా ఉందని పలువురు రైతులు వాపోతున్నారు..

**ఎని ్నకల కారణంగా వచ్చిన అధికారులు:**
వాస్తవానికి ఎన్నికల నిబంధనల కారణంగా స్థానిక జిల్లాకు చెందిన వారు ఎవరు కూడా పనిచేసే చోట ఉండక ఇతర జిల్లాలకు వెళ్లాల్సి వచ్చింది.. ఇందులో భాగంగా ఇతర జిల్లాలకు చెందిన తహశీల్దార్లు ఇతర స్థాయి అధికారులు ఇక్కడకి రావడం జరిగింది.. ఎని ్నకలు ముగిసాయి.. ఎని ్నకల లెక్కింపు అనంతరం కొత్త ప్రభ్వుతం ఏర్పడుతుంది.. ఈలోగా ఎని ్నకల నిబంధనల కారణంగా వచ్చిన అధికారులు తిరిగి వారి వారి ప్రాంతాలకు బదిలిపై వెళ్లడం జరుగుతుంది.. కావున ఈలోగా సమస్యాత్మకమైన వన్ బి విషయంలో ఎందుకు జోక్యం చేసుకోవాలి అనే ఆలోచనలో చాలామంది అధికారులు రెవెన్యూ రికార్డులలోని వన్‌బి ఇతర అంశాలపై దృష్టి పెట్టలేదని తెలిసింది.. ఈ కారణంగా రైతులు చాలా వరకు నష్టపోవడం జరుగుతోంది.. మరోపక్క విద్యా సంవత్సరం ప్రారంభం కానుండడంతో విద్యార్థులకుఅవసరమైన ధ్రువీకరణ పత్రాలు విషయంలో కానీ, ఇతర అంశాల్లో గానీ, అధికారులు పూర్తి బాధ్యతగా లేకుండా నామమాత్రంగా వ్యవహరించడం జరుగుతోంది.. దీంతో విద్యార్థులకు ఇతర ప్రాంత అధికారుల వలన చాలా వరకు పనులు ముందుకు సాగడం లేదని తెలుస్తోంది.. ముఖ్యంగా రెసిడెన్షియల్ ధ్రువీకరణ పత్రం, ఇతర పత్రాలపై ధ్రువీకరణ చేస్తూ సంతకాలు చేయాల్సిన అధికారులు ముందుకు రావడం లేదు.. ఇలా జిల్లాలో పలు ప్రభుత్వ అధికారులు ఎని ్నకల సాకుతో విధులకు దుమ్మా కొడుతూ రావడం సర్వ సాధారణమైందనేది వాస్తవం..

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**– ఎస్ఐ తిరుపాలు**



**బనగానపల్లెరూరల్,మే29,ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడనున్న తరుణంలో గ్రామాల్లో మద్యం సేవించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకూడదని అదే విధంగా గ్రామాల శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని నందివర్గం ఎస్ఐ తిరుపాలు హెచ్చరించారు. బుధవారం నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని నందివర్గం గ్రామంలో ప్రజలకు ఎన్నికల ఫలితాల రోజున ఎలాంటి అల్లర్లకు పాల్పకూడదని అలాగే డీజే సౌండ్స్, విజయోత్సవ ర్యాలీలు, బాణసంచా కాల్చడం వంటి వాటికి అనుమతిలేదన్నారు. కౌంటింగ్ రోజున 144 సెక్షన్‌తోపాటు పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎలాంటి అల్లర్లను ప్రోత్సహించకూడదని అందరూ వారి వారి ఇళ్లల్లోనే ఉండాలని కౌంటింగ్ రోజు ప్రశాంత వాతావరణానికి సహకరించాలని ఆయన కోరారు. ఇప్పటికే రాజకీయ పార్టీ నాయకులకు ముందస్తు నోటీసులు అందజేశామని ఆయన తెలిపారు. కావునా ప్రజలు, ఆయా పార్టీల నాయకులు వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అల్లర్లు, దాడులకు పాల్పడకుండా పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నందివర్గం పోలీస్‌లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కొరటమద్దిలో పోలీసుల కవాతు



**గడివేముల, మే29, ప్రభాతవార్త;** గడివేముల మండలంలోని కొరటమద్ది గ్రామంలో బుధవారం నాడు ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య పోలీసు సిబ్బందితో కలిసి పోలీసు కవాతు నిర్వహించారు. కౌంటింగ్ అనంతరం బహిరంగంగా ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, సంబరాలకు అనుమతి లేదన్నారు. అనుమతి లేకుండా కౌంటింగ్ సెంటర్ వద్దకు ఎవరూ వెళ్లరాదన్నారు. 144 సెక్షన్ అమలులో ఉంటుందని, అలాగే పోలీసు 30 యాక్ట్ కూడా అమలులో ఉంటుందని, ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించాలన్నారు. శాంతియుత వాతావరణంలో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తే చర్యలు



**కోడుమూరు,మే 29, ప్రభాతవార్త :** నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని కోడుమూరు మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ హెచ్చరించారు. బుధవారం ఆయన స్థానిక కిరణ్ సీడ్స్ దుఖాణాన్ని ఆకసి ్మకంగా తనిఖీ చేశారు. త్వరలో ప్రారంభమవుతున్న ఖరీఫ్ సీజన్‌కు కోడుమూరు మండలంలో అధిక శాతం రైతులంతా పత్తి విత్తనాలను విక్రయిస్తున్నారన్నారు. పట్టణంలోని విత్తన సీడ్ దుఖాణదారులంతా ప్రభుత్వ అనుమతి ఉన్న సీడ్ విత్తనాలనే విక్రయించాలన్నారు. మండలంలో ఎక్కడైన లూజ్ పత్తి విత్తనాలను విక్రయించే వారి గురించి తనకు సమాచారం ఇవ్వండి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుత సీజన్‌లో రైతులంతా యు.ఎస్ 7069 అనే రక ం పత్తి విత్తనాలనే సాగు చేసుకునేందుకు సిద్దమయ్యారని, ఈ రకం విత్తనాలను పట్టణంలోని విశ్వజిత్ ట్రేడర్స్,రాఘవేంద్ర ట్రేడర్స్ దుఖాణాలకు 12 వేల సీడ్స్ ప్యాకెట్లను ప్రభుత్వం కేటాయించిందన్నారు. కాగా కిరణ్ సీడ్స్‌లో కొన్ని కంపెనీలకు చెందిన ఐదు రకాల పత్తి సీడ్స్ ప్యాకెట్లను సేకరించి వీటిని నాణ్యత ప్రమాణాలను పరీక్షించేందుకు తాడేపల్లి గూడెం ల్యాబ్ పంపిస్తున్నామని చెప్పారు.

# విత్తన విక్రయ దుకాణాల్లో ఏడీఏ తనిఖీ

**– అధిక ధరలకు విక్రయించినట్లయితే కఠిన చర్యలు – ఏడీఏ ఆంజనేయులు**

**గడివేముల, మే29, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని విత్తన విక్రయ దుకాణాలను బుధవారంనాడు ఆత్మకూరు ఏడీఏ ఆంజనేయులు జిల్లా అంతర్గత విత్తన తనిఖీల్లో భాగంగా తనిఖీ చేశారు. ఇందులో మొక్కజొన్న, కంది, పత్తి విత్తనాలకు సంబంధించంఇ స్టాకు బోర్డు, బిల్లులు, స్టాక రిజిస్టర్ ్ల అన్ని పరిశీలించారు. విత్తన విక్రయదారులు విధిగా పాటించాల్సిన నియమాలను తెలియజేశారు. స్టాక్ బోర్డు, ధరల పట్టిక సూచిని రైతులకు కనపడేటట్లుగా ఉంచాలన్నారు. నిల్వలను విక్రయానికి ముందు ఏఓకు తెలియజేయాలని, అధిక ధరలకు విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిరైతు విత్తనం కొనుగోలుకు ముందు విధిగా లైసెన్సు పొందిన విత్తన షాపులో మాత్రమే విత్తనాలను కొనుగోలు చేసి రశీదును, ఖాళీ సంచిని పంట నిమిత్తం భద్రపరుచుకోవాలని, ఇంకా ఏదైనా అనుమానాలు ఉంటే మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని సూచించారు. ఏడీఏ వెంట మండల వ్యవసాయ అదికారి హేమసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల శ్రమను దోచుకుంటున్న అధికారులు

**పత్తికొండ,మే 29,ప్రభాతవార;** ఉపాధి కూలీల శ్రమను అధికారులు దోచుకుంటున్నారని ఏఐటియుసి తాలుక కార్యదర్శి గుంటి రంగన్న మండిపడ్డారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఉపాధి పనిలో కూలీలు 6రోజులు పనిచేస్తే ఐదురోజుల వేతనాలు వేస్తున్నారని కూలీలు వాపోతున్నారన్నారు. ఆయా గ్రామాల్లో వారం రోజులు పనిచేస్తే ఐదు రోజుల వేతనాు ఇస్తున్నారని కూలీల శ్రమను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఉపాధి కూలీలు ఎన్నిరోజులు పనిచేస్తే అన్నిరోజుల కూలీలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎంపిడిఓ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇలాంటి అవినీతికి పాల్పడుతున్న టిఏలు,ఎఫ్ఏలు,ఏపిఓపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# టిడిపి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం..

**– రూ.5వేలు ఆర్థిక సహాయం**



**పెద్దకడుబూరు,మే 29,ప్రభాతవార్త :** మండల పరిధిలో చిన్నకడుబూరు గ్రామానికి చెందిన కోసిగి పెద్ద ఈరన్న కుమారుడు కోసిగి తాయన్న అనే టిడిపి కార్యకర్త అనారోగ్యంతో మృతిచెందాడని ఆయన కుటుంబానికి టిడిపి పార్టీ అన్నివిధాలుగా అండగా ఉంటుందని గ్రామ టిడిపి అధ్యక్షుడు మల్లమ్మ గారి నరసన్న భరోసా ఇచ్చారు. బుధవారం టిడిపి కార్యకర్తలతో కలిసి తాయన్న కుటుంబ సభ్యులను పరామర్శించి టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి తరుపున రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో కూడా పార్టీ అన్నివిధాల అండగా ఉంటుందని కుటుంబ సభ్యులంతా ధైర్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు గౌడ్ల నల్లారెడ్డి,కల్లు లక్ష్మన్న, రామాంజనేయులు,లక్ష్మన్న,హనుమయ్య,కంపాటి లక్ష్మన్న,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాలు కొనుగోలు చేసేవారు ఖచ్చితంగా రశీదు పొందాలి



**బేతంచెర్ల,మే29,ప్రభాతవార్త:** జిల్లా అంతర్గత తనిఖీల్లో భాగంగా ఆళ్లగడ్డ వ్యవసాయశాఖ అధికారి, స్క్వాడ్ రాంమోహన్‌రెడ్డి బుధవారం పట్టణంలోని వివిధ దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా పలు దుకాణాల్లో విత్తనాలు, ఎరువుల స్టాక్‌లను పరిశీలించి సంబంధిత రిజిస్టర్లను తనిఖీ చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసే రైతులకు తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలని దుకాణాల నిర్వాహకులను ఆదేశించారు. అలాగే కొనుగోలుచేసే రైతులు సైతం రశీదులను ఖచ్చితంగా తీసుకోవాలని ఆయన సూచించడం జరిగింది. ఆయనతోపాటు మండల వ్యవసాయాధికారి కిరణ్ కుమార్ ఉన్నారు.

# ఆదోని ఏరియా ఆస్పత్రిని సందర్శించిన బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి

**– సౌకర్యాలు, వసతులపై ఆరా**



**ఆదోనిలీగల్, మే29, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని బుధవారం టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పార్థసారథి సందర్శించారు. ఆస్పత్రిలోని డాక్టర్లతో కలిసి చికిత్సల గురించి అడిగి తెలుసుకున్నారు. మంచి వైద్యాన్ని అందించాలని డాక్టర్లకు సూచించారు. వైద్యం కోసం వచ్చిన రోగులకు వారికి అవసరమైన అన్ని చికిత్సలు సకాలంలో చేయించి వారిని సంతోష పరచాలని సూచించారు. ఈయన వెంట కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# పండ్లతోటల సాగును సద్వినియోగం చేసుకోండి



**కొత్తపల్లి,మే29,ప్రభాతవార్త :** ఉపాధి జాతీయా హామి పఃథకం ద్వారా జాబ్‌కార్డు కలిగిన ప్రతి రైతు పండ్లతోటల సాగును సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూర్ క్లస్టర్ ఏపీడి అన్వరాబేగం ఉపాధి హామి కూలీలకు,సిబ్బందికి సూచించారు.ఆమె బుధవారం మండలంలోని ముసలిమడుగు,ఎర్రమఠం గ్రామ సమీపంలో జరుగుతున్న ఉపాధి హామి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి జాతీయా హామి పథకం ద్వారా జాబ్‌కార్డు కలిగిన ప్రతి రైతుకు 16 రకాల పండ్ల మొక్కలు సాగుకు దరఖాస్తూ చేసుకోని ఈ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.పండ్ల తోటల సాగుకు ప్రభుత్వం వందశాతం రాయిలీ కల్పిస్తుందన్నారు.అనంతరం ఉపాధి హామి కూలీల మస్టర్‌లను తనిఖీ చేశారు.కొలతల ప్రకారమే వేతనాలు అందుతాయని, ఉపాధి హామి కూలీలు సమయపాలన పాటించాలన్నారు.మస్టర్ లలో అవకతవకలు లేకుండా చూడాలన్నారు. ఉపాధి హామి కూలీల సంఖ్యపెంచాలని ఉపాధి హామి సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామి ఏపీవో రేష్మా,టేక్నికల్ అసిస్టెంట్ ఒబులమ్మ,ఫీల్డ్ అసిస్టెంట్ శీలం దేవదాసు,శీలం అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిల్డింగ్ నిర్మాణం కాకుండానే అడ్మిషన్ చేసుకుంటున్న నారాయణ పాఠశాలను సీజ్ చేయాలి

**–ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యూ, ఏఐఎస్ఏ**




**కర్నూలు విద్య, మే 28, ప్రభాతవార్తః** ప్రభుత్వ గుర్తింపు లేకుండా, బిల్డింగ్ నిర్మాణం పూర్తికాకుండా అడ్మిషన్ చేస్తున్న నారాయణ పాఠశాలను తక్షణమే సీజ్ చేయాలని పిడిఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి సోమన్న, ఏఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి ఏ నాగరాజులు డిమాండ్ చేశారు. నగరంలోని జోహలాపురం రోడ్డుకు ఉన్న నారాయణ బిల్డింగ్ ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె భాస్కర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, ఏఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి నాగరాజులు మాట్లాడుతూ కర్నూలు నగరంలో జోహలాపురం నందు ప్రభుత్వ గుర్తింపు లేకుండా బిల్డింగ్ నిర్మాణం కాకుండా అక్రమంగా అడ్మిషన్లు చేస్తున్న నారాయణ పాఠశాలను తక్షణమే సీజ్ చేయాలన్నారు. ఈటెక్నో ఒలంపియాడ్, సిఏ కోర్సుల పేరుతో అక్రమంగా అడ్మిషన్లు చేసుకుంటున్నారన్నారు. పాఠశాలల్లోనే పాఠ్యపుస్తకాలను, దుస్తులను అమ్ముతూ విద్యాలయాలను వ్యాపారసంస్థగా మారుస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. నారాయణ విద్యాసంస్థల గుర్తింపును రద్దుచేస్తు యాజమాన్యం మీద క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.నారాయణ పాఠశాల ప్రభుత్వ జీఓలను, విద్యాధికారులను లెక్కచేయకుండా అడ్మిషన్ చేసుకుంటూ వేలకు వేల రూపాయల ఫీజులు దండుకుంటున్నారన్నారు. అక్రమంగా పాఠశాలలో పుస్తకాలు, దుస్తులను బహిరంగంగా సరుకుల్లా అమ్ముతున్నారన్నారు. పై అధికారులు స్పందించి చర్యలు తీసుకోని పక్షంలో పెద్ద ఎత్తున అందోళన చేస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో పిడిఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆది, జిల్లా ఉపాధ్యక్షుడు దామోదర్, ఎఐఎస్ఏ జిల్లా అధ్యక్షుడు నాగార్జున, ఏఐఎస్ఎఫ్ నగర కోశాధికారి ఆశోక్, నగర నాయకులు నవనీత్, వర్ధన్, ఏఐఎస్ఏ నగర కార్యదర్శి నాని తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా విక్రేత అరెస్టు,రిమాండ్ కు తరలింపు

**కొత్తపల్లి,మే29,ప్రభాతవార్త :** మండలంలోని పాత మాడుగుల గ్రామంలో బుధవారం నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని కొత్తపల్లి యస్ఐ హరిప్రసాద్ తెలిపారు.పోలిస్‌లు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పాత మాడుగుల గ్రామానికి చెందిన బొచ్చు సుబ్బన్న అనే వ్యక్తి కృష్ణానదిలో పుట్టి ద్వారా నాటు సారాను తెలంగాణ రాష్ట్రం నుంచి ఎక్కువ ధరకు అమ్ముకోవాలని ఉద్దేశ్యంతో తెల్లని ప్లాస్లిక్ సంచులలో,బాటిల్లలో నాటుసారా సంగమేశ్వరం ఘాట్‌కు తరలించారు.అక్కడి నుంచి నెంబర్ ప్లేట్‌లేని ఎక్స్ ఎల్ మోటర్ బైకుపై తరలిస్తుండగా రాబడిన సమాచారం మేరకు కాపుకాచి పాతమాడుగుల బస్సుస్టాప్ వద్ద సట్టుకున్నామన్నారు.ప్లాస్టిక్ సంచుల్లో ఉన్న 35 ప్లాస్టిక్ రెండు లీటర్ల బాటిల్లలో 70 లీటర్ల నాటు సారాను స్వాదీనం చేసుకున్నామని తెలిపారు.దీంతో పాటు బైకును,పుట్టిని స్వాదీనం చేసుకున్నారు.అతనిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చెసి ఆత్మకూర్ కోర్టులో హాజరు పరుచగా రిమాండ్ విధించారని పెర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పొలిస్ సిబ్బంది పాల్గొన్నారు.



# నగరవాసులకు ఒకే ప్రాంతంలో అన్నిరకాల గృహపకరణాలు తెచ్చిన సంస్థ సత్య

**–రూ.25 వేల వస్తువులు కొనుగోలుచేసి ఉచితంగా బంగారు కాయిన్ పొందండి**



**కర్నూలు విద్య, మే 29, ప్రభాతవార్తః** ఇప్పుడు మన కర్నూలు నగరంలో సత్య ఏజెన్సీ సరికొత్తగా 21 షోరూమ్స్‌ను నగర వాసులకు అందుబాటులోకి తెచ్చినట్లు ఆ సంస్థ ఎండి జాన్సన్ పేర్కొన్నారు. బుధవారం కర్నూలు నగరంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ ఎదురుగా బైరెడ్డి కాంప్లెక్స్ నందు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్‌చేసిన సత్య ఏజెన్సీ షోరూం లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర హెడ్ సెంథిల్, సత్యప్రాజెక్టు మేనేజర్ లిఖీత అయా కంపెనీల ప్రతినిధుల సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ నగర వాసులకు ఒకే ప్రాంతంలో అన్నిరకాల గృహోపకరణాలు అందుబాటులోకి తెచ్చిన సంస్థ మన సత్య అని పేర్కొన్నారు. తద్వారా తగ్గింపు ధరలతో పాటు సమయం వృధా కాకుండా ఉంచిందన్నారు. సత్య ఎండి జాన్సన్ మాట్లాడుతూ ఐ ఫోన్ ప్రియుల కల సహకారం చేసుకోవాలంటే ఇప్పుడు మన సత్యలో ఐ ఫోన్ రూ.13.50 వేలకే ప్రారంభోత ్సవ ప్రతే ్యక అఫర్‌గా ప్రకటించడం జరిగింది. అంతేకాకుండా గృహపకరణాల వస్తువులైన 32 ఇంచుల టివి మొదలగు ఫ్రీజ్‌లు, వాషింగ్‌మెషిన్, ఏసీ, మిక్సిలు, మైబైల్‌యాక్సిసరీస్ కొనుగోలుదారులకు సిద్దంగా ఉన్నాయన్నారు. రూ.25 వేల వస్తువులు కొనుగోలు చేస్తే ఉచితంగా బంగారు కాయిన్ పొందే అవకాశం కల్పిస్తుందని తెలపడానికి తనకెంతో గర్వంగా ఉందన్నారు. కొనుగోలుదారుల ముఖాల్లో చిరునవ్వులు చూడాలన్నదే మా అభిలాష అని జాన్సన్ పేర్కొన్నారు.

# బాలకార్మికుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించండి

**– సబంధిత అధికారులను అదేశించిన జిల్లా కలెక్టరు**



**నంద్యాల విద్య, మే 29, ప్రభాతవార్తః**
బాల కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టిసారించి జూన్ 30 నాటికి నంద్యాల జిల్లాను బాలకార్మిక రహిత జిల్లాగా రూపొందించడానికి సంబంధిత అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు అదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో జిల్లా కలెక్టరు అధ్యక్షతన జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది. జిల్లా ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ జూన్ 1 నుండి 30వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా బాలకార్మికుల నిర్మూలనపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రణాళికబద్దంగా చర్యలు తీసుకోవాలన్నారు. బాలలను పనిలో పెట్టుకున్న యజమానులపై బాలకార్మిక నిర్మూలన చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టరు సూచించారు. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి సంబంధిత జాబితాను కార్మికశాఖ సహాయ కమిషనర్ అందజేసి తదితర చర్యలను గైకొనాలని కలెక్టరు డిఈఓను అదేశించారు. గుర్తించిన బాలల వయసు నిర్ధారణ చేసి ఆరోగ్యపరీక్షలను నిర్వహించాలని డిఎంహెచ్ఓను అదేశించారు. అర్హులైన పిల్లలకు సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించుటకు చర్యలు తీసుకోవాలని సంక్షేమశాఖ డీడిని అదేశించారు. వీధి బాలలను గుర్తించి అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని స్త్రీ శిశు సంక్షేమ అధికారులను అదేశించారు. మొక్కుబడి రీతిలో కాకుండా బాలకార్మికుల ఖచ్చితమైన ప్రదేశాలను గుర్తించి సమాచారం ఇస్తే రెస్క్యూ బృందాలను పంపిస్తామన్నారు. బాలకార్మికుల సంక్షేమం కోసం జిల్లా టాస్కోర్స్ కమిటీ సభ్యులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈసమావేశంలో కార్మికశాఖ సహాయ కమిషనరు బషిరున్నిసా బేగం, జిల్లా వైద్యాధికారి డా.రాగిరి వెంకటరమణ, డిఈఓ సుధాకర్‌రెడ్డి, వరల్డ్ విజన్ ఇండియా, స్టార్ సొసైటి, మదర్ సొసైటి, బర్డ్స్ సొసైటి, తదితర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కుమార స్వామివారికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు,మే29,ప్రభాతవార్త**
శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కొసం షష్టిని పురస్కరించుకోని దేవస్థానం బుదువారంనాడు ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి(కుమారస్వామి)వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం,షష్టి తిధి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా)నిర్వహించబడింది.కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉధ్యోగ,వ్యాపార,వ్యవహారాలలో అటుపోట్లు తోలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి.ఈ అబిషేకానికి ముందుగా దేశం శాంతిసౌబాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతివైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,జనులకు ఆయారారోగ్యాలు,అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం,సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు.అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ,వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

# శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలంప్రాజెక్టు,మే29,ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా) బుదువారంనాడు నటరాజ కూచిపూడి నాట్య నిలయం నరసరావుపేట వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మూహికవాహన,ఏకదంతాయా,మహాగణపతి,ఓంనమ:శివాయ,తాండవ నృత్యకరి, శివశివశంకరా,అఖిలాండేశ్వరీ తదితర గీతాలకు రావిపాటి ఓంకారేశ్వరి,డోలా రాజ్యలక్ష్మి, ఎం.కార్తిక సహస్ర,మనిమల ప్రవస్తీకశాస్ర్త,మురుగుల నాగశ్రీవల్లి,గమలపాటి మానస,రాతకుండ్ల లక్ష్మి విహారి,కె.జ్యోతి తదితరులు నృత్యప్రదర్శన చేసారు.ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయ నృత్యం,వాయిద్య సంగీతం,భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

# అస్పృశ్యత, అంటరానితనం హిందూత్వంలో లేదు



**కర్నూలు విద్య, మే 29, ప్రభాతవార్తః**
అస్పృశ్యత అంటరానితనం హిందూత్వంలో లేదని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సహకార్యదర్శి పర్రె కోటేశ్వర్‌రావు అనా ్నరు. కర్నూలు నగరంలో ఇండస్ స్కూల్‌లో జరుగుతున్న బజరంగ్ దళ్ శౌర్య ప్రశిక్షన వర్గలో బుధవారం కావలి నుండి విచ్చేసిన విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సహకార్యదర్శి పర్రె కోటేశ్వర్‌రావు మాట్లాడుతూ అస్పృశ్యత, అంటరానితనం హిందూ సమాజంలో రుగ్మత కాదు, ఆచారం కాదు, బలవంతంగా రుద్దబడిన ఒకే ఒక విభజన సిద్ధాంతమని బజరంగ్ దళ్ కార్యకర్తలు వివరించారు. మొగలాయల కాలంలో బ్రిటీష్ పరిపాలనలో హిందూత్వం మీద రుద్దబడిన ఒకే ఒక విభజన వ్యూహామని దానిని రూపుమాపుటకు బజరంగ్ దళ్ కార్యకర్తలు ప్రతి గ్రామంలో వార్డుల్లో, బస్తీల్లో ఏవరైతే సమాజానికి దూరంగా ఉంచబడిన వర్గాలతో మమేకమై మిగతా హిందూ సమాజంలో భాగస్వామ్యం వహించే విధంగా నిరంతరం పనిచేయాలని హిందూత్వంలో వారు కూడ భాగమని బజరంగ్ దళ్ కార్యకర్తలు తెలియజేయాలని వాటికి తగిన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించే సమాజం యొక్క సమరతను కాపాడడానికి నిరంతరం బజరంగ్ దళ్ కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశాలల్లో బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ టి ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర కో కన్వీనర్ పోలేపల్లి సందీప్, బజరంగ్ దళ్ రా ్రష్ట నాయకులు సి రవికుమార్, పెంచల్‌రెడ్డి, కమ్మయ్య, పిచ్చయ్య చౌదరి, శశికుమార్, నీలి నరసింహా తదితరులు పాల్గొన్నారు.

# స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు ఇవ్వాలి



**దేవనకొండ,మే 29,ప్రభాతవార్త :** ఖరీఫ్ సీజన్ వ్యవసాయం నిమిత్తం రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు ఇవ్వాలని అలాగే నూతన పంట రుణాలు,కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయాలని,రుణమాఫీ అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్,రైతు సంఘం మండల కార్యదర్శి సూరి,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మహబూబ్ భాషా,రైతుసంఘం నాయకులు శ్రీరాములు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని దేవనకొండ,తెర్నేకల్,కోటకొండ గ్రామాల్లోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు అధికారులకు ఏపి రైతుసంఘం,ఏపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందచేశారు. దేవనకొండ బ్యాంకు దగ్గర అశోక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వీరశేఖర్ మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ మొదలైన నేపథ్యంలో రైతులు వ్యవసాయం కోసం పెట్టుబడుల నిమిత్తం ప్రభుత్వ,ప్రైవేటు బ్యాంకులు,ప్రైవేటు వ్యక్తుల దగ్గర విరివిగా అప్పుల కొరకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. మందులు,ఎరువులు,విత్తనాల ధరలు రైతులకు నానాటికి భారమవుతున్నాయని ప్రభుత్వ బ్యాంకులు మాత్రం రెన్యువల్‌కే పరిమితమవుతూ రైతులకు వ్యవసాయానికి సహాయం చేయడంలో ముందడుగు వేయడం లేదన్నారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడులకు సంబంధించి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాలని కోరారు. అలాగే ప్రైవేటు బ్యాంకులు,ప్రైవేటు వ్యక్తుల నుండి రైతులను కాపాడాలన్నారు. కొత్త పంట రుణాలు మంజూరు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న రుణమాఫీని బ్యాంకులు సహృదయంతో రైతుల పట్ల కరుణతో తీవ్ర నష్టాల్లో ఉన్న రైతులను ఆదుకునేందుకు రుణమాఫీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, ప్రజాసంఘాల నాయకులు యూసుఫ్‌భాషా,గాజుల శ్రీనివాసులు,కెపి రాముడు,అస్లాం భాష,కౌలుట్ల,లక్ష్మిరెడ్డి,గోవిందు,నారాయణ,రంగన్న,మురళీ తదితరులున్నారు.

## కేజిబివికి అన్లైన్లో ధరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి సీట్లు ఇవ్వాలి - ఎస్ఎఫ్ఐ



**కర్నూలు విద్య, మే 29, ప్రభాతవార్త:** కేజిబివికి అన్లైన్లో ధరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి సీట్లు ఇవ్వాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ అధ్వర్యంలో సర్వశిక్ష అభియాన్ కర్నూలు జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ విజయజ్యోతి కుమారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లా మాట్లాడుతూ దేశంలోనే కర్నూలు జిల్లా అక్షరాస్యతలో చివరి స్థానంలో ఉందని అందులో ముఖ్యంగా మహిళా అక్షరాస్యతలో చాల వెనుకబడి ఉందన్నారు. నిత్యం వలసలు వెళుతూ వాళ్ళ జీవనం సాగిస్తున్నారు. అలాంటి చాల మంది విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లలను తమతో పాటు వలసలు తీసుకెళ్లడం ఇష్టం లేక కేజిబివిల్లో చదివించాలని అన్లైన్లో ధరఖాస్తు చేసుకుంటే చాలమంది విద్యార్థులకు సీట్లు రాకపోవడంలో విద్యార్థులు చదవడం మధ్యలోనే మానివేసి తమతోపాటు దూర ప్రాంతాలకు వలసలకు తీసుకెళ్లె పరిస్థితులు జిల్లాలో ఎక్కువగా ఉన్నాయన్నారు. అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ స్పందించి అప్లయిచేసుకున్న ప్రతి విద్యార్థికి సీట్లు కేటాయించేలా చూడాలని కోరారు. అదేవిధంగా కేజిబివిల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నగర అధ్యక్ష కార్యదర్శులు అమర్, సాయి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనాలి :- ఏడిఎ



**ఆలూరు,మే 29,ప్రభాతవార్త :** రైతులు లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనాలని ఏడిఎ సునీత అన్నారు. బుధవారం వ్యవసాయాధికారి వెంకటేశ్వరగౌడ్ ఆధ్వర్యంలో ఏడిఎ సునీత విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏడిఎ సునీత,ఏఓ వెంకటేశ్వరగౌడ్‌లు మాట్లాడుతూ ప్రతి డీలర్ ఎమ్మార్పీ ధరకే పత్తివిత్తనాలను రైతులకు అందచేయాలన్నారు. రైతు కొన్న వాటికి తప్పనిసరిగా రశీదులు తీసుకోవాలని తెలిపారు. విత్తన దుకాణదారులు కూడా రశీదులు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. దుకాణదారులు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు,దుకాణదారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నిషియన్లకు శిక్షణా తరగతులు



**నందికొట్కూరు,మే 29, ప్రభాతవార్త:** పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ల్యాబ్ టెక్నిషియన్ల హాండ్ స్ ఆన్ శిక్షణ కార్యక్రమం జిల్లా మలేరియా అధికారి వి.కామేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు శిక్షణా తరగతులను ప్రతి ల్యాబ్ టెక్నిషియన్ ఈ అవకాశాన్ని వినియోగించుకొని మలేరియా రక్త పూతలు ఏ విధంగా సేకరించాలి, ఎలా పరీక్షించాలి అనే విషయాలు తెలుసుకొని మలేరియా వ్యాప్తిని అరికట్టడంలో తమ వంతు సహకారం అందించి 2027 సంవత్సరానికి మలేరియా ఎలిమినేషన్ జరిగేటట్లుగా చూడాలని ఆయన తెలిపారు. అదే విధంగా మలేరియా మైక్రోస్కోపు నందు మలేరియా పరాన్న జీవి ఏ విధంగా ఉంటుందో పరీక్షించి తెలుసుకోవాలని సూచించారు. జిల్లాలో మూడవ బ్యాచ్ రెండు రోజులు నందికొట్కూరు నిర్వహించడం జరుగుతుందని సహాయ మలేరియా అధికారి జి.వరప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి యం.రామక్రిష్ణయ్య, ల్యాబ్ టెక్నిషియన్లు పాల్గొన్నారు.

## బాలనాగిరెడ్డి గెలవాలని శ్రీశైలంలో ప్రత్యేక పూజలు



**పెద్దకడుబూరు,మే 29,ప్రభాతవార్త :** మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి వరుసగా నాలుగోసారి భారీ మెజార్టీతో గెలుపొందాలని కురువ సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న కుటుంబ సమేతంగా శ్రీశైలం దేవస్థానంలో బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జూన్ 4న వెలువడే ఎన్నికల ఫలితాల్లో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి భారీ మెజార్టీతో నాలుగోసారి గెలవడం ఖాయమని ఇందుకోసం శ్రీశైలంలో తమ కుటుంబ సభ్యులతో కలిసి గణపతి స్వామి,శ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామిలకి ప్రత్యేక పూజలు చేయడం జరిగిందన్నారు. అలాగే ఎమ్మెల్యే బాలనాగిరెడ్డితో పాటు ఆదోని,గుంతకల్లులలో కూడా సాయిప్రసాద్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డిలు గెలుపొంది ఒకే తల్లి కడుపున పుట్టిన ముగ్గురు అన్నదమ్ములు విజయదుంభి మోగించి చరిత్ర సృష్టించడం ఖాయమన్నారు. ముగ్గురు అన్నదమ్ములు ఒకే పార్టీలో గెలుపు కోసం మంత్రాలయం,ఆదోని,గుంతకల్లు నియోజకవర్గాల ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని మూడు నియోజకవర్గాల్లో భీమ్‌రెడ్డి కుటుంబానికి తిరుగు లేదన్నారు.

## పండ్లతోటలు పెంపకం ద్వారా అధిక లాభాలు అర్జించవచ్చు :- ఏపిఓ రామకృష్ణ



**తుగ్గలి,మే 29,ప్రభాతవార్త :** వ్యవసాయంపై ఆధారపడిన రైతన్నలకు జాతీయ ఉపాధి హామీ పథకంలో పండ్లతోటలు పెంపకం ద్వారా అధిక లాభాలు అర్జించవచ్చునని ఏపిఓ రామకృష్ణ,ఈసి ప్రదీప్‌కుమార్‌లు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన తుగ్గలిలోని ఎంపిడిఓ కార్యాలయం నందు ఎంపిడిఓ విజయలక్ష్మి సమక్షంలో పండ్లతోటల పెంపకం వాటి వల్ల రైతులకు కలిగే లాభాలు తదితర అంశాల గురించి టిఏ,ఫీల్డ్ అసిస్టెంట్లకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయమే పరమావధిగా పెట్టుకున్న రైతన్నకు మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకం సుస్థిర ఆదాయాన్ని కల్పించాలని ప్రభుత్వ దృఢ నిశ్చయంతో ఉందన్నారు. ఈ పథకంలో రైతన్నలకు సబ్సీడీతో వివిధ రకాల పండ్ల తోటలను పెంచుకుని సుస్థిర ఆర్థిక అభివృద్ధిని పొందుటకు సన్న,చిన్నకారు రైతుల కుటుంబాలకు ప్రభుత్వం మంచి సువర్ణ అవకాశం కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్క రైతు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఏలు వెంకన్న,చంద్రశేఖర్,జెసి రామాంజనేయులు,రామకృష్ణ,రాజశేఖర్,జయరాముడు, పరిదప్పాతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు ఘనస్వాగతం పలికిన వీరశైవ లింగాయత్ రాష్ట్ర సభ్యుడు బాదాడ కౌశిక్‌కుమార్



**తుగ్గలి,మే 29,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దంపతులు విదేశీ పర్యటన ముగించుకుని బుధవారం ఉదయం హైదరాబాద్ చేరుకున్నారు. అయితే హైదరాబాద్ చేరుకున్న నారా చంద్రబాబునాయుడు దంపతులను శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పుష్పగుచ్ఛం అందచేసి ఘనస్వాగతం పలకడం జరిగిందని వీరశైవ లింగాయత్ రాష్ట్ర సభ్యుడు బాదాడ కౌశిక్‌కుమార్ తెలిపారు. ఎన్నికల ఫలితాలకు తేదీ దగ్గర పడుతుండడంతో హైదరాబాద్‌కు చంద్రబాబు రాక నేపథ్యంలో టిడిపి నేతలు ఘనస్వాగతం పలికేందుకు పెద్దఎత్తున శంషాబాద్ విమానాశ్రయానికి తరలిరావడంతో వచ్చారన్నారు. సిఎం..సిఎం..అంటూ నినాదాలతో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం మారుమోగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యతో ఉద్యోగ అవకాశాలు అధికం

**- 484 మంది విద్యార్థులకు ఉద్యోగ అపాయింట్‌మెంట్ అర్డర్స్**




**నంద్యాల విద్య, మే 29, ప్రభాతవార్త:** పాలిటెక్నిక్ విద్యతో ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉన్నాయని విద్యార్థులు చిన్న వయసులోనే ఉద్యోగాలు సంపాదించడం వల్ల త్వరగా వారి కేరిర్‌లో ఉన్నత స్థానాలకు చేరుకునే అవకాశాలు అధికంగా ఉన్నాయని ట్రైనింగ్ మరియు ప్లేస్‌మెంట్ అఫీసరు ఎంఎవి రామకృష్ణ, టెక్నికల్ ఎడ్యుకేషన్ అధికారి నాగేశ్వర్‌రావు, దివాకర్‌లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు ప్రిన్సిపాల్ విసిహెచ్ శ్రీనివాస్ ప్రసాద్ అధ్వర్యంలో బుధవారం ఉద్యోగ విజయోత్సవ కార్య క్రమాన్ని నిర్వహించారు. పాలిటెక్నిక్ కళాశాలలోని వివిధ కోర్సుల్లో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు 23 కంపెనీలు ఉద్యోగ ప్రాంగణ ఎంపికల ఇంటర్యూలు నిర్వహించాయి. అర్హత సాధించిన విద్యార్థులందరికి అపాయింట్‌మెంట్ అర్డర్స్ కాపీలను అందజేశారు. 484 మంది విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు ఈ కళాశాల నుంచి లభించడం కళాశాలకున్న విశ్వసనీయతకు నిదర్శనం అనా న్నరు. భవిష్యత్తులో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు మంచి భవిష్యత్తుతో పాటు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. అధికారులు ఇచ్చిన ఉపన్యాసాలు విద్యార్థుల్లో స్పూర్తిదాయకంగా నిలిచాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు అయా శాఖల విభాగాధిపతులు డా.జి.సురేష్‌బాబు, రాజేష్, శ్రీనివాసరెడ్డి, సంజీవరాయుడు, రఘునాథ్‌రెడ్డితో పాటు ప్లేస్‌మెంట్ కో-ఆర్డినేటర్, అధికారులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఈప్రభుత్వానికి ఉపాధ్యాయ సమస్యలు పట్టవా? - సమస్యల పరిష్కారానికి



**నంద్యాల విద్య, మే 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మౌలాలి, అజాంబేగ్‌లు సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. ఎస్టీయు ప్రధమ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జిల్లాకు సంబంధించిన ఉపాధ్యాయుల పెండింగ్ మెడికల్ బిల్లులు, మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతులు, మోడల్ స్కూల్ టీచర్ల 010 హెడ్ కింద జీతాల చెల్లింపులు, ఏపిజిఎల్ఐ మిస్సింగ్ క్రిడెట్స్ వంటి సమస్యలపై ప్రాతినిధ్యం వహించారు. జూన్ 12 పాఠశాలలు తిరిగి ప్రారంభం అవుతాయని అంతలోపు పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను సకాలంలో చేర్చేందుకు ప్రభుత్వంతో చర్చించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర సంఘ అధ్యక్ష ప్రధానకార్యదర్శులైన సాయి శ్రీనివాస్, రంగనాథ్‌రెడ్డిలకు విన్నవించుకున్నారు. వీరు ప్రభుత్వంతో చర్చలు జరిపి న్యాయం చేయాలని వారు కోరారు.

## ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థల ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలి



**దేవనకొండ,మే 29,ప్రభాతవార్త :** ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థల ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యాసంవత్సరం పూర్తికాక ముందే ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి యధేచ్ఛగా ముందస్తుగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నారన్నారు. పెద్దపెద్ద హోర్డింగులు మరియు రంగు రంగుల కరపత్రాలతో విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను ఎర వేసి ఆకర్షణీయమైన అలంకరణతో విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఆకర్షింపచేసి అడ్మిషన్లు నిర్వహిస్తున్నారన్నారు. విద్యాసంస్థల యాజమాన్యాలు యధేచ్ఛగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నా విద్యాశాఖ అధికారులు ఒక్క ప్రకటన కూడా ఇవ్వకపోవడం,ప్రత్యక్ష,హెచ్చరికలు జారీ చేయకపోవడం,చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు వారి కార్యాలయాలకే పరిమితం కాకుండ విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకుని సీజ్ చేసి,గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి భాస్కర్,మండల నాయకులు సురేంద్ర,ఈశ్వర్,లోకేష్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రార్థించే పెదవులకన్నా సహాయం చేసే చేతులు మిన్నా

**- జర్నలిస్టుకు రూ.13 వేలు సహాయం**



**కర్నూలు విద్య, మే 29, ప్రభాతవార్త:** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారది జర్నలిస్టులేనని భారతీయ జనతాపార్టీ కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర తెలిపారు. బుధవారం కర్నూలు నగరంలోని కలెక్టర్ కార్యాలయం మీడియా రూం వద్ద అనారోగ్యానికి గురై ఇన్ ఫ్లక్షన్కు గురైన సీనియర్ జర్నలిస్టు ఓబులేసు తన కాలును డాక్టర్లు తొలగించడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఓబులేసుకు నగరూరు రాఘవేంద్ర, జర్నలిస్టులు కలిసి రూ.13 వేలు ఆర్థిక సహాయం అందిచారు. ఈసందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర మాట్లాడుతూ దేవుళ్ళను ప్రార్థించే పేదవులకన్నా సహాయం చేసే చేతులు గొప్పవని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ పథకాలు జర్నలిస్టులకు అందడంలో ఇబ్బందులున్నాయని చెప్పారు. కార్యక్రమంలో ఫోటో విడియో జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మీసారా రామస్వామి, రామన్న, సురేష్, రాము, నందకిశోర్, శ్రీనాథ్‌రెడ్డి, మున్నా, శ్రీనివాసులు, చిన న్నయ్య, రామకృష్ణ, జయబాబు తదితరులు పాల్గొన్నారు.

## కేదర్‌నాథ్‌లో టిడిపి కార్యకర్త ప్రత్యేక పూజలు



**మంత్రాలయం,మే 29,ప్రభాతవార్త:** మంత్రాలయం ఉమ్మడి పార్టీల ఎంఎల్ఏ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి ఎంఎల్ఏగా విజయం సాధించాలని కోరుతూ టిడిపికార్యకర్త కేదర్‌నాథ్, బద్రినాథ్ ఆలయాల్లో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన పోలి వీరేష్ అనే టిడిపి భక్తుడు,కార్యకర్త సుదూర ప్రాంతాలైన కేదర్‌నాథ్,బద్రినాథ్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయడం చెప్పుకోదగ్గ విషయం.

## 34వ వార్డులో డెంగ్యూ వ్యాధి

**-ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-డెంగ్యూ వ్యాధి బాలిక గృహాన్ని సందర్శించిన మున్సిపల్ కమిషనరు**



**నంద్యాల విద్య, మే 29, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పట్టణంలో పారిశుద్ద్యలోపం పెరిగిపోయింది. గత కొద్దిరోజుల క్రితం కలుషీత నీరుతాగి బండిఆత్మకూరు, బనగానపల్లె మండలంలోని ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురై నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందిన సంఘటనలున్నాయి. నంద్యాల పట్టణం 34వ వార్డులో డెంగ్యూవ్యాధి నమోద అయిందని వైద్యశాఖ అధికారులు గుర్తించారు. దీంతో మున్సిపల్ కమిషనరు నిరంజన్‌రెడ్డి బుధవారం వార్డు పర్యటనలు చేపట్టారు. 14, 15, 24, 30, 34 వార్డుల శానిటేషన్ పనులను పరిశీలించారు. 34వ వార్డులో డెంగ్యూవ్యాధి నమోదైన ఆ కుటుంబంలోని బాలిక తల్లిదండ్రులతో మాట్లాడి డెంగ్యూవ్యాధికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈమధ్య సమయంలో ఎక్కడికైనా ఊరికి వెళ్లారా అని ప్రశ్నించారు. డెంగ్యూ వ్యాధి వల్ల కలిగే దుష్ప్రిమానాలు వివరించారు. వార్డులో డెంగ్యూ వ్యాధి నమోదు కావడంతో వార్డు హెల్త్ సెక్రెటరీ మలేరియా సబ్‌యూనిట్ అఫీసర్, శానిటరీ మేస్త్రీ, వార్డు సెక్రెటరీలు కూడ వీధుల వెంట పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపించారు. పట్టణంలో డెంగ్యూ వ్యాధి నివారణకు వైద్య ఆరోగ్యశాఖతో పాటు మున్సిపల్ శాఖ కూడ ప్రతే ్యక చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

## రబీ ఇన్‌పుట్ సబ్సీడీ జాబితా ప్రదర్శన

**తుగ్గలి,మే 29,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలిలోని రైతుభరోసా కేంద్రం నందు రబీ 2023-24ఇన్‌పుట్ సబ్సిడీ రైతుల జాబితాను అన్ని రైతు భరోసా కేంద్రాలలో ప్రదర్శించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి పవన్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ ఇన్‌పుట్ సబ్సిడీ 2087మంది రైతులకు రూ.2,6కోట్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ జాబితాలో ఏమైనా తప్పులు ఉంటే రెండురోజుల లోపు రైతులు తమ రైతుభరోసా కేంద్రాలలో తెలియజేయాలని సూచించారు.

## నేటి నుండి భక్తయోగాంజనేయ స్వామి ఉత్సవాలు

**దేవనకొండ,మే 29,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పి కోటకొండ గ్రామంలో కొలువైన శ్రీ భక్తయోగాంజనేయ స్వామి ఉత్సవాలు నేటి (గురువారం) నుండి ప్రారంభమవుతున్నాయని ఆలయ వ్యవస్థాపకులు యోగేశ్వరరావు బుధవారం విలేకర్లకు తెలిపారు. హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో కలశ స్థాపన,హోమాలు,జపములు,తీర్థ ప్రసాదాలు, జూన్ 1వ తేదీన రథోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృప పొందాలన్నారు.

**అండర్-19 కబడ్డీ పోటీలు :-** భక్త యోగాంజనేయ స్వామి ఉత్సవాల్లో భాగంగా ఓపెన్ టు ఆల్ అండర్-19 కబడ్డీ పోటీలు జూన్ 1వ తేదీ నుండి జరుగుతున్నట్లు ఆర్గనైజర్లు దస్తగిరిగౌడ్,దేవేంద్రగౌడ్,హరికృష్ణలు తెలిపారు. పోటీలలో పాల్గొనే జట్లు ఈ నెల 31వ తేదీ లోపు ప్రవేశ రుసుం రూ.400లు చెల్లించాలన్నారు. గెలుపొందిన జట్లకు మొదటి,రెండవ,మూడవ,నాల్గవ బహుమతుల కింద రూ.12వేలు,రూ.7వేలు,రూ.3,500లు,రూ.2వేలు అందచేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న జట్లు 7671865023,3353093866ను సంద్రపదించాలన్నారు.

# పత్తి విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు



:- ఫర్టిలైజర్ దుకాణాలపై వ్యవసాయాధికారుల దాడులు

:- రికార్డులు సరిగా లేని దుకాణాల్లో పత్తి విత్తనాల అమ్మకాలు నిలుపుదల

:- వ్యవసాయ సహాయ సంచాలకులు బి బాలవర్థిరాజు

**ఆదోని రూరల్,మే 29,ప్రభాతవార్త :** ఫర్టిలైజర్,విత్తన దుకాణ యజమానులు పత్తి విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని వ్యవసాయ సహాయ సంచాలకులు బి బాలవర్థిరాజు హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని విత్తన దుకాణాల నందు వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో వ్యవసాయ సహాయ సంచాలకులు బి బాలవర్థి రాజు,మండల వ్యవసాయాధికారి అశోక్‌కుమా ర్‌రెడ్డిలు దాడులు నిర్వహించడం జరిగింది. శ్రీ దీప్తి ట్రేడర్స్ నందు రికార్డులు సరిగా లేనందున మొత్తం రూ.34,85,082ల విలువైన పత్తి,మిరప,కంది విత్తనాల అమ్మకాలు నిలుపుదల చేశారు. జయలక్ష్మి సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ నందు రూ.7,13,562ల విలువగల పత్తి విత్తనాల అమ్మకాలు నిలుపుదల చేయడం జరిగింది. అలాగే భువనేశ్వరి సీడ్స్ అండ్ ఫెస్టిసైడ్స్,హైటెక్ ఆగ్రో ఏజెన్సీస్ నందు పత్తి విత్తనాల నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపడం జరిగింది. ఈ సందర్బంగా వ్యవసాయ సహాయ సంచాలకులు బి బాలవర్థిరాజు మాట్లాడుతూ అధిక ధరలకు పత్తి విత్తనాలు విక్రయిస్తే అట్టివారిపై కఠిన చర్యలు చట్టప్రకారం తీసుకుంటామని తెలిపారు. రైతు సోదరులు పత్తి,ఏదైన విత్తనాలు కొనేటప్పుడు లైసెన్స్ కలిగి ధృవీకరించిన డీలర్ వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని, బిల్లు తప్పకుండ తీసుకోవాలన్నారు. బిల్లు నందు లాట్ నంబర్ కచ్చితంగా ఉండేటట్లు చూసుకోవాలని రైతులను కోరారు. అంతేకాక మండలానికి 160పత్తి విత్తన నమూనాలను టార్గెట్‌గా ఇవ్వడం జరిగిందని ఇందులో 80నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించడం జరిగిందన్నారు. 125హెచ్‌టి శాంపిల్స్ కొరకు కిట్స్ ఇవ్వడం జరిగిందన్నారు. అందులో 25రకాలైన పత్తి విత్తనాలను అక్కడికక్కడే హెచ్‌టి టెస్ట్ చేయడం జరిగిందన్నారు.

# మానసిక, శారీరక ఎదుగుదల లేని పిల్లల కోసం సత్వర చికిత్స కేంద్రం ఏర్పాటు -జిల్లా కలెక్టరు డా.జి.సృజన




**కర్నూలు హాస్పిటల్, మే 29, ప్రభాతవార్తః** పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధులతో పాటు మానసిక శారీరక ఎదుగుదల లేని పిల్లల కోసం జిల్లా సత్వర చికిత్స కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టరు డా.జి.సృజన పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో నేషనల్ హెల్త్ మిషన్ గ్రాంట్ కింద కోటి 6 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన జిల్లా సత్వర చికిత్స కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్బంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జాతీయ ఆరోగ్యమిషన్ రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమాలు (ఆర్బీస్క్) ద్వారా 0 నుండి 18 సంవత్సరాల వయసు వున్న పిల్లలను హెల్త్ స్క్రీనింగ్ చేసి పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధులతో పాటు మానసిక శారీరక ఎదుగుదల లేని వారిని ముందుగా గుర్తించి సంబంధిత పిల్లలను జిల్లా సత్వర చికిత్స కేంద్రానికి రెఫర్ చేస్తే జిల్లా సత్వర చికిత్స కేంద్రంలో ఉండే వైద్యులు చిన్నారులను అక్కున చేర్చుకొని వారిని మాములు స్థితికి తీసుకువచ్చేందుకు వైద్యసేవలు అందించి పిల్లల జీవన నాణ్యతను మెరుగుపరుస్తారని కలెక్టరు తెలిపారు. పుట్టుకతో వచ్చే లోపాలు వ్యాధులతో పాటు మానసిక శారీరక ఎదుగుదల లేని సమస్యలను వెంటనే గుర్తిస్తే వాటిని త్వరగా నయం చేయడమే జిల్లా సత్వర చికిత్స కేంద్రం యొక్క లక్ష్యమని కలెక్టరు పేర్కొన్నారు. పుట్టుకతో వచ్చే సమస్యలు పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపుతాయని అలా పుట్టుకతో వచ్చేలోపాలు వ్యాధులతో పాటు మానసిక, శారీరక సమస్యలతో ఇబ్బంది పడుతున్నవారికి జిల్లా సత్వర చికిత్స కేంద్రం అండగా నిలుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా. వెంకటరంగారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.ప్రవీణ్‌కుమార్, ఆర్‌బిఎస్కె జిల్లా ప్రొగ్రామ్ అధికారి హేమలత, ఏపీఎంఎస్ఐడిసి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మిడుతూరులో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు



**మిడుతూరు, మే29, ప్రభాతవార్త;** మిడుతూరులో తితిదే ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమైనట్లు తితిదే హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి తెలిపారు. మండలకేంద్రమైన మిడుతూరులో వెలిసిన శ్రీ లక్ష్మిచెన్నకేశవస్వామి దేవస్థానంలో తిరుమల తిరుపతి దేవస్థానముల హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ మద్రామాయణం, బుధవారం మహాభారతం, గురువారం భగవద్గీతలపై జయదేవానంద స్వామిచే ధార్మిక ప్రవచనాలు, ప్రతిరోజూ భజనలు, శుక్రవారం గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తితిదే హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను స్థానిక భజన మండలిచే ఆవిష్కరించారు. ధర్మ ప్రచారకులు చెంచు రామ్మోహన్ రావు, రామకృష్ణారెడ్డితో పాటు భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

# ఇరుపార్టీల అభ్యర్థుల కౌంటింగ్ ఆరు రోజులు గడువు




**ఆత్మకూరు మే29,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గంలో ఇరుపార్టీల అభ్యర్థుల కౌంటింగ్‌కు ఆరు రోజులు మాత్రమే గడువు ఉండడంతో వైసిపి, టిడిపి అభ్యర్థుల గెలుపు ఓటమిలపైనే నాయకులు, ప్రజలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఏ పార్టీకి ఓటర్ల తీర్పు వెలువడుతుందో అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మా పార్టీది గెలుపు అంటూ ఒకవర్గం మరో వర్గం మాపార్టీది గెలుపు అంటూ ప్రజలో చెబుకుంటు తిరుగుతున్నారు. కౌంటింగ్ జూన్4వతేదిన కొనసాగించేందుకు అభ్యర్థుల గెలుపు ఓటమిలపై నియోజకవర్గంలో రాజకీయ నాయకులు ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి, వైసిపి అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డిలపై ఓటరులు గెలుపు దీమా ఎవరిది అంటూ ఎదురుచూస్తునే ఉన్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో ఈసారి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఇరు పార్టీల అభ్యర్థుల గెలుపు నువ్వా నేనా అంటూ ప్రజలో దీమా వ్యక్తం చేస్తున్నారు. ఏ పార్టీ అభ్యర్థి గెలిచిన 6వేల నుంచి 15వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తారనే విమర్శలు అధికంగా వినిపిస్తున్నాయి. మరో ఆరు రోజులో కొనసాగే కౌంటింగ్ కోసం ముఖ్యమైన రాజకీయ నాయకులు మా పార్టీదే గెలుపు అంటూ దీమ వ్యక్తం చేస్తున్న తీరు శ్రీశైలం నియోజకవర్గంలో కొనసాగుతుంది.

## మైనర్లు మోటారు బైకు నడిపితే రూ 25000జరిమానా



**నంద్యాల, మే 29,ప్రభాతవార్తప్రతినిధి :** రవాణాశాఖలో జూన్ 1వ తేది నుండి బారీ మార్పులు కొత్త నిబంధనలు అమలులోకి రానున్నాయి. మైనర్లు బైకు నడిపితే ఒక నుండి రూ 25000జరిమానా విదించనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల దేశంలో వివిద రకాల కంపెనీలకు చెందిన బైకుల సంఖ్య బాగా పెరిగింది.దీనికి తోడు కేవలం డౌన్ పేమెంట్ల తక్కువ కట్టినా.. వారికి బైకును అప్పగిస్తున్నారు.దానికి పూచీకత్తుగా వివిద కంపెనీలు దరావత్తు ఇస్తుండటంతో మార్కెట్‌లో వాహనాలు సంఖ్య బాగా పెరిగింది. దీనికెఇ తోడు కాలుగున్నంగా వచ్చిన మార్పుల దృశ్యంగా గ్రామీణ పట్టణాల్లో కూడా అరుబయటకు బహిర్గ భూమికి వెళ్లాలన్నా చాల మంది యువకులు బైకు లేనిది వెల్లలేని పరిస్థితులు వచ్చాయి. అలాగే కూలీ, పని కనీసము బిచ్చాటన చేసే వ్యక్తులు వాహనాలపై మక్కువ చూపుతున్నారు. దీనికితోడు నూతన బైకుల కంటే పాతబైకులు అమ్మకాల సంఖ్య గణనీయంగా పెరిగింది. దీనితో మైనర్లుకూడా బైకులు నడుతు ప్రమాదాలకు గురి అవు తున్నారు.అలాగే మైనర్లు ఇష్టము వచ్చినంత వేగముగా వాహనాలు నడుపుతున్నారు ఇలాంటి తరుణంలో ప్రభుత్వం వాహనాలు నడిపే వారిపై కొరడా జులుపనుంది, అందులో బాగంగా జూన్ 1వ తేది నుండి రవాణా శాఖలో నూతన విదానము ప్రవేషపెట్టనుంది.అందులో మైనరుల్ల వాహనము నడుతూ పట్టుబడితే రూ 25000జరిమానా విదించాలని నిర్ణయించింది.అలాగే అతి వేగముతో వాహనము నడుతూ పట్టుబడితే రూ 1000నుండి రూ 2000వరకు జరిమానా కట్టాల్సి ఉంటుంది అలాగే లైసన్సు లేకుండా వాహనం నడిపితే రూ 500 జరిమానా వేస్తారు.మైనర్లు వాహనము నడిపితే రూ 25000జరిమానాతో పాటు 25సంవత్సరాలు వచ్చే వరకు డ్రైవింగ్ లైసన్సు పొందకుండా అంక్షలు విదించాడానికి నిర్ణయము తీసుకుంది.

# అర్హులైన గర్భవతులకు, చిన్నపిల్లలందరికి వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలి



**కర్నూలు హాస్పిటల్, మే 29, ప్రభాతవార్తః** గర్భవతులకు, చిన్నపిల్లలందరికి వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం యుపిహెచ్‌సి జోహరాపురం-2 పరిధిలోని బుధవారిపేట సచివాయం-3 నందు జరుగుచున్న టీకాల కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా.వై ప్రవీణ్‌కుమార్ తనిఖీచేసి గర్భిణి స్త్రీలకు, పిల్లలకు సంబంధించిన వ్యాక్సినేషన్ రికార్డులు, రిపోర్టులను పరిశీలించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ గర్భిణి మరియు పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు వ్యాధుల బారీన పడకుండా రక్షణ కల్పిస్తాయని ఆరోగ్యకార్యకర్తలు తమ పరిధిలోని అర్హులైన గర్భవతులకు, చిన్నపిల్లలందరికి సమయానుసారంగా వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలని ముఖ్యంగా ఎంఆర్ 1, ఎంఆర్2 వ్యాక్సిన్‌లు 100 శాతం పూర్తిచేయాలని, ఆ వివరాలను ఆర్‌సిహెచ్ పోర్టల్ నందు అప్లోడ్ చేయాలని మరియు ఎఎన్ఎం, ఏపీ హెల్త్‌యాప్, ఎంసిపీ కార్డు నందు ప్రతి గర్భిణీ స్త్రీ వివరాలను అప్డేట్ చేయాలని అదేశించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు ఐరన్ మరియు మిటమిన్ ఎ సిరఫ్‌లను పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో డిస్ట్రిక్ కమ్యూనిటి మొబిలైజర్ ప్రసాద్, ఆరోగ్యకార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్య....అహా...ఓహో... : ప్లేస్‌మెంట్స్ ఎక్కువ



**నంద్యాల విద్య, మే 29, ప్రభాతవార్తః** ఇంటర్మీడియట్ అనంతరం విద్యార్థులు ఎక్కువగా ఇంజనీరింగ్ విద్య పట్ల అకర్శితులవుతున్నారు. కేరిర్ పరంగా ఏ బ్రాంచి తీసుకుంటే ఎక్కువ ప్లేస్‌మెంట్స్ ఉంటాయి. ప్రస్తుతం డిమాండ్ ఉన్న కోర్సుల ఏమిటి అన్న అంశంపై జెఎన్‌టియు ప్లేస్‌మెంట్ అఫీసర్ వాటి యొక్క ప్రాధాన్యతను వివరించారు. గత ఐదు, పది సంవత్సరాల క్రితం సిఎస్ఈ అనే బ్రాంచికి ఎక్కువ ప్లేస్‌మెంట్స్ వస్తున్నాయి. కోర్ బ్రాంచిలకు మంచి ప్యాకేజిలతో ప్లేస్‌మెంట్స్ లభిస్తున్నాయి. కళాశాలల్లో సిఎస్ఈ బ్రాంచికి 90 శాతం ప్లేస్‌మెంట్స్ వస్తున్నట్లు కళాశాల నిర్వాహకులు పేర్కొంటున్నారు. గత ఏడాది దాదాపు 80 కంపెనీలు అయా కళాశాలల్లో ఇంటర్వ్యూలు నిర్వహించారు. విద్యార్థులకు నాల్గవ ఏడాది మొదటి సెమిస్టర్ నుంచి వివిధ కంపెనీలు అయా కళాశాలల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. సెలెక్టు అయిన విద్యార్థులకు వారే శిక్షణ కార్యక్రమాలు ఇస్తారు. ఇప్పుడున్న ట్రెండ్స్ ప్రకారం కేవలం కంప్యూటర్ అధారిత ఉద్యోగాలకే డిమాండ్ అనడం అపోహ మాత్రమే. కోర్ కంపెనీలు కూడ భారీ జీతంతో రిక్రూట్ చేస్తున్నారు. ఇంజనీరింగ్ పూర్తి అవ్వగానే చేతిలో ఉద్యోగం ఉండాలి అని భావించే వాళ్లు కమ్యూనికేషన్ స్కిల్స్‌లో చాల మంచి పట్టు ఉండాలి. టెక్నికల్ స్కిల్స్ బాగా తెలిసి ఉండాలి. ఏ బ్రాంచికి చెందిన విద్యార్థులయిన కనీసం ఒకటి లేదా రెండు కోర్ సబ్జెక్టుల్లో మంచి నైపుణ్యం కలిగి ఉండాలి. ఫైనలియర్ చేసే విద్యార్థులు ఇండస్ట్రీకి అవసరమైన ప్రాజెక్టులను తీసుకొని వాటిలో ప్రావీణ్యత సంపాదించాలి. కోర్ బ్రాంచెస్ కోర్సులైన సివిల్, మెకానికల్, ఈఈఈ విద్యార్థులకు 60 శాతానికి పైగా ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉంటున్నాయి. ఈసిఈ కోర్ సబ్జెక్టు అయిన విఎల్‌ఎస్ఐ వంటి వాటిపై పెరుగుదల ఉంది. కంప్యూటర్ కోర్సుల వైపు కూడ నేటి యువత ఎక్కువగా అసక్తి చూపడం విశేషం.

## ఆదోని నాది..అభివృద్ధి చేయడం నా భాధ్యత..!

:- ఎన్నికలు అయిన తర్వాత కొందరు అభ్యర్థులు మాయమయ్యారు

:- నేను మాత్రం ప్రజల్లోనే ఉంటా

:- మోడల్ హాస్పిటల్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం..

:- ఎన్‌డిఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పార్థసారథి



**ఆదోని,మే 29,ప్రభాతవార్త :** ప్రజలకు మెరుగైన వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లి చికిత్స చేసుకోవడం ఇబ్బంది అవుతుందనే ఉద్దేశ్యంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మెడికల్ కాలేజీ,మెడికల్ హాస్పిటల్‌ను ఆదోని నియోజకవర్గ పరిధిలోని నాగలాపురం పంచాయతీలో మెడికల్ కాలేజ్‌ను అలాగే పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ హాస్పిటల్‌ను ప్రభుత్వం నిర్మిస్తుందని ఎన్‌డిఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పార్థసారథి వాల్మీకి అన్నారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన సందర్శించారు. ముందుగా హాస్పిటల్‌ను సందర్శించి రోగులకు మెరుగైన వైద్యం అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే మరుగుదొడ్లు పరిశీలించారు. కానీ మరుగుదొడ్లు ఒకటి మాత్రమే పని చేస్తుందని మిగతా మరుగుదొడ్లు పనిచేయకపోవడంతో అప్పుడే తలుపులు వేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇంకా ఆరు రోజుల్లో ఎన్నికల ఫలితాలు వెలువడుతాయని ఆ తర్వాత హాస్పిటల్ యొక్క స్థితిగతి విషయాలపై గురించి వైద్యులతో చర్చిస్తానని ఆసుపత్రి అభివృద్ధి కోసం నిధులు అవసరమైతే కేంద్రం నుంచి నిధులను మంజూరు చేయించి ఆదోని హాస్పిటల్‌ను మోడల్ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మకుమార్,టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకుడు రామాంజ నేయులు,టిడిపి,బిజెపి నాయకులు బంగారప్ప,గోపాల్,సాయికుమార్,శశిధర్,రాము, పీరా తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల భాదతో రైతు ఆత్మహత్య

**దేవనకొండ,మే 29,ప్రభాతవార్త :** అప్పుల భాదతో పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని జిల్లేడుబుడకల గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇలా వున్నాయి. జిల్లెడబుడకల గ్రామానికి చెందిన కొండమీద హరిచంద్ర(39)అనే రైతు తనకున్న పంట పొలాల్లో పంటలు వేసినప్పటికీ పంటలు సక్రమంగా రాక పంటలకు చేసిన అప్పులు సుమారు రూ.8లక్షల మేర అప్పులు కావడంతో అప్పులు ఎలా తీర్చాలని మనస్థాపానికి గురై చనిపోవాలన్న ఉద్దేశ్యంతో పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## జ్వాలవీరభద్రస్వామివారికి విశేష పూజలు



**శ్రీశైలంప్రాజెక్టు,మే29,ప్రభాతవార్త :** లోకకలా ్యణం కోసం దేవస్థానం బుదువారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలోని వీరభ ద్రస్వామివారికి(జ్వాల వీరభద్రస్వామివా రికి)విశేష పూజలు నిర్వహించడం జరిగిం ది.ఆలయప్రాంగణంలోని మల్లికార్జుస్వామి వారికి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికా గుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు.శిల్పాశాస్త్ర పరిబాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది.కాగా ప్రతి బుదువారం ప్రదోషకాలంలో విశేష అబిషేకం కార్యక్ర మం దేవస్థానం నిర్వహిస్తోంది.కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజను నిర్వహించబడింది.తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ,ఫలు రకాల ఫలోదాకాలతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్దజలంతోనూ విశేష అభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

## బలవన్ మరణంకు పాల్పపడ్డ యువపూజారి



**శ్రీశైలంప్రాజెక్టు,మే29,ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రంలో లింగాయత్ సత్రంలో రూం నెంబర్ 13లో ఆదోనికి చెందిన యువకుడు మఠంగారి మహేశ్(24)సంవత్సరాలు పౌరోహిత్యం చేసే యువకుడు బలవన్ మరణంకు పాల్పపడ్డాడని శ్రీశైలం సర్కిల్ ఇన్స్‌పేక్టర్ ప్రసాదరావు తెలిపారు.రూంలు ఆత్మహత్యకు పాల్పపడ్డ విషయం గమనించిన స్థానికులు సమాచారం తెలపడంతో సంఘటన స్థలికి చేరి పరిశీలించడం జరిగిందని పేర్కన్నారు.మహశ్ర అనే యువకుడు ఉచితంగా పౌరోహిత్యం చేస్తు జీవనం సాగిస్తు ఉండేవాడని,ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతూ మనస్థాపంతో చనిపోయి ఉండవచ్చునని చెప్పారు.అదే విధంగా మృతి చెందిన మహేశ్ తండ్రి మఠం బసవరాజు తన తల్లిని చంపిని కేసులో ముధ్దాయిగా ఉండి జైలుకు కూడా వెళ్లి వచ్చినట్లు తెలిపారు.ప్రస్తుతం అతను పరారిలో ఉన్నట్లు వివరించారు.తల్లి చనిపోవడం,తండ్రి కానరాకపోవడం తన కుటుంబ సభ్యులు కూడా ఎవ్వరు లేరన్న భాధతో కూడా జీవితంపై విరక్తి కలిగి ఘటనకు పాల్పడి ఉండవచ్చునని అన్నారు.కేసు నమొదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

## వ్యక్తి అనుమానాస్పద మృతి

**మిడుతూరు, మే29, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మిడుతూరుకు చెందిన రాము(30) అనే యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడని కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. మృతుడు రాముకు అతని భార్యకు మనస్పర్థలు ఉన్నాయని, బుధవారం సాయంత్రం ఇంటి వద్ద వారు ఇరువురు మాటమాట పెంచుకోగా ఆ సమయంలో మృతుడు కుప్పకూలి కిందపడ్డాడని, వెంటనే చికిత్స నిమిత్తం తరలించారు. రాముకు ఆస్పత్రిలో చికిత్స చేసిన అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న రూరల్ సీఐ విజయభాస్కర్, ఎస్ఐ జగన్‌మోహన్ ఆస్పత్రికి చేరుకొని రాము మృతదేహాన్ని పరిశీలించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## డిఎస్‌పి ఆధ్వర్యంలో కర్ణాటక మద్యం ధ్వంసం

:-47 బాక్సులు,4517 టెట్రా పాకెట్ల పటుబడిన మద్యం

:-బహిరంగ మార్కెట్‌లో రూ.3.24 లక్షలు విలువ

:-మద్యాన్ని ట్రాక్టర్‌తో తొక్కించిన పోలీసులు



**మాధవరం(మంత్రాలయం),మే 29,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం పోలీస్ స్టేషన్‌లో గతంతో పట్టుబడిన అక్రమ కర్ణాటక మద్యాన్ని డిఎస్‌పి సీతారామయ్య ఆధ్వర్యంలో బుధవారం ధ్వంసం చేశారు.8 కేసుల్లో సుమారు 47 బాకు స్లు,4517 టెట్రా పాకెట్ల మద్యాన్ని ట్రాక్టర్‌తో తొక్కించి ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ ఈ మద్యంతో పాటు 5లీ.నాటుసారాను ధ్వంసం చేశామన్నారు .వీటి విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.3.24 లక్షలు ఉంటుందన్నారు.కాబట్టి ఎవరైనా కర్ణాటక మద్యం రవాణా చేసినా, విక్రయించినా,కొనుగోలు చేసినా ఉపేక్షించేది లేదన్నారు.ఎంతటి వారినైనా కఠినంగా శిక్షిస్తామన్నారు.వీరివెంట సిఐ ఎరిషా వలి,ఎస్ఐ కృష్ణమూర్తి సిబ్బంది భాస్కర్, వీరాంజినేయులు, వీరేష్,వీరాంజినేయులు, మునాఫ్ తదితరులు ఉన్నా రు.